1 St Year
Happy Work Anniversary.


షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 5 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 05 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 5 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 05 January 2026 PAGES : 8 PRICE : 3/-

## జెలెన్స్కీని పుతిన్ బంధిస్తే..? ట్రంప్ను ప్రశ్నించిన అమెరికా కాంగ్రెస్ సభ్యుడు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 04)

ఇంటర్నెట్డెస్క్: వెనెజువెలాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో చేపట్టిన సైనిక చర్యను భారత సంతతికి చెందిన చట్టసభ సభ్యుడు రోఖన్నా తీవ్రంగా తప్పుబట్టారు. ఈ చర్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరమైన ధోరణులకు దారి తీస్తాయని హెచ్చరించారు. తాజా దాడులను ఆయన యుద్ధ చర్యగా అభివర్ణిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వెనెజువెలాలో పాలన మార్పు కోసం ట్రంప్ యుద్ధాన్ని ప్రారంభించి మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్)ను మోసం చేశారన్నారు. ఇరాక్, అఫ్గానిస్థాన్, లిబియాలో -మిగతా 2లో

## తర్వాత వంతు మీదే: ప్రత్యర్థి దేశాలకు ట్రంప్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 04)

వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన అనంతరం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లాటిన్ అమెరికాలోని ప్రత్యర్థి దేశాలను హెచ్చరించారు. మెక్సికో, క్యూబా, కొలంబియా సైతం మాదకద్రవ్యాలను తయారు చేస్తూ.. అక్రమంగా అమెరికాలోకి సరఫరా చేస్తున్నాయని ఆరోపించారు. అనేక ముఠాలకు కూడా ఈ దేశాలు ఆశ్రయమిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే తర్వాత వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఆయా దేశాలలోని డ్రగ్స్ ఉత్పత్తి చేసే ప్రయోగశాలపై దాడులు చేయడానికి కూడా -మిగతా 2లో

## ఒలింపిక్స్-2036 నిర్వహణకు భారత్ సన్నద్ధమవుతోంది ప్రధాని మోదీ




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 04)

ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ (ఘ్రీతీవఅంతీఘ వీశీఅఱ) అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

గత దశాబ్ద కాలంలో భారత్లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ - 17 ఫిఫా వరల్డ్కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా -మిగతా 2లో

# భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర దశ - దిశ మారబోతోంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)

అమరావతి: భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి విమానం ల్యాండింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్సలో పోస్టు చేశారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

'2014 - 2019 మధ్య కాలంలో ఈ విమానాశ్రాయ నిర్మాణం ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టింది. ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన 4 శాతం పనులు కూడా పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. గడిచిన 18 నెలల్లో విమానాశ్రయ పనులు వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి రావడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. భోగాపురం ఎయిర్ పోర్టు ఆ ప్రాంత కనెక్టివిటీ పెంచి అభివృద్ధికి దోహద పడుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, నేషనల్ హైవేలు, ఐటీ సహా వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర దశ దిశ మారబోతోంది. అన్ని ప్రాంతాల సమగ్రఅభివృద్ధికి సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ....ఈ శుభసందర్భాన ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నా" అని చంద్రబాబు పోస్టు పెట్టారు.

**ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు: మంత్రి లోకేశ్**

"భోగాపురానికి వాలిడేషన్ ఫ్లైట్ రాకతో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు వచ్చినట్లు అయింది. ఆ ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. కనెక్టివిటీ పెరుగుదల సహా ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఈ ప్రాజెక్టుకు దూరదృష్టితో మార్గనిర్దేశం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. ఈ ఏడాది జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం కానుంది" అని లోకేశ్ వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్: బీసీ జనార్దన్ రెడ్డి**

"భోగాపురం విమానం ల్యాండింగ్ ఏపీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్. వాలిడేషన్ ఫ్లైట్ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరం. రాష్ట్ర విమానాయానరంగంలో ఇది చరిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్పోర్టు ఎంతో దోహదపడుతుంది. భోగాపురం ఎయిర్పోర్ట్తో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారతాయి" అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం... ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం

### 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారమని ప్రభుత్వం వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)

రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను



ఉదాహరణగా చూపిస్తూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది.ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలు దేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, -మిగతా 2లో

## తెలుగువారి సేవలో నాలుగు తరాలు

### వారణాసి వాసికి పూర్ణకుంభ పురస్కార ప్రదానం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)

గుంటూరు కలెక్టరేట్, న్యూస్టుడే: వారణాసిలో నాలుగు తరాలుగా తెలుగువారికి విశిష్ట సేవలందిస్తున్నారు. తెలుగువారు వారణాసికి వస్తే.. ఇంటికొచ్చిన బంధువుల్లా వారికి సౌకర్యాలను కల్పిస్తూ.. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను విస్తరింపజేస్తున్నారు వేమూరి వెంకట సుందరశాస్త్రి. నాలుగు తరాలుగా ఆయన కుటుంబం అక్కడ సేవలందిస్తోంది. వారణాసి తెలుగుసమితిగా ఏర్పడి తెలుగు భాషకు, సంస్కృతీ సంప్రదాయాలకు సేవలందిస్తున్న వెంకట సుందరశాస్త్రికి గుంటూరులో



జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ వేదికగా పూర్ణకుంభ పురస్కారం దక్కింది. రాష్ట్ర శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు.
-మిగతా 2లో

## వినూత్న సంస్కరణలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)

వినూత్న సంస్కరణలతో కొత్త పథకాలు అమలు చేస్తున్నామని ఏపీ సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించామని వెల్లడించారు. పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎన్ఎస్ఎఫ్డీసీ రుణాలు తీసుకున్నవారికి రూ.40 కోట్ల వడ్డీ మాఫీ చేశామని గుర్తుచేశారు. "చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షమ వసతి గృహాలకు మరమ్మతులు చేశాం. రూ.60 కోట్లతో గురుకులాలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షత మంచినీరు అందిస్తున్నాం. రూ.105 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం.వైకాపా హయాంలో ఒక్క హాస్టల్ నిర్మించలేదు. కనీసం హాస్టళ్లకి మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పెంచేందుకు కొత్తగా శానిటరీ వర్కర్ను నియమిస్తున్నాం. ఐఐటీ, నీట్లో తృటిలో అవకాశం చేజారిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. నర్సింగ్ విద్యార్థులకు ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాం. -మిగతా 2లో

## మా పునాది వల్లే ఈ మైలురాయి భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

### భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్పై స్పందించిన జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)



విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, ‹మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో -మిగతా 2లో

## భాష, వారసత్వం, సంస్కృతి వల్లే మన సంబంధాలు బలోపేతం: మారిషస్ అధ్యక్షుడు



2

## ఏపీ కాట్వా ప్రకాశం జిల్లా 11 వ వార్షికోత్సవంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 4)

పొదిలి వేదికగా ఏపీ కాట్వా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కాపు కులానికి సంబంధించిన ఉపాధ్యాయులకు అలాగే 35 సంవత్సరాల సర్వీస్ చేసి రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులకు ఈ కాట్వా సమావేశంలో అందరిని సన్మానించటం గొప్ప గర్వించదగ్గ విషయమని జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ పదో తరగతిలో 570కి పైగా మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ.20 వేల నగదు ప్రోత్సాహం ఆకుపాటి అందించారు. ఏపీ కాట్వా తరుపున అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బీసా బత్తిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాసరావు, కోశాధికారి గంగాధర్, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహారావు, పలువురు కాపు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి శివ సాత్వికని ఆశీర్వదించిన దామచర్ల జనార్దన్‌రావు దంపతులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)

ఒంగోలు నగరంలోని రాం నగర్ 15వ డివిజన్ నందు డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ కూమార్తె లక్ష్మి శివ సాత్విక ఓణిల వేడుకల్లో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తన సతీమణి నాగ సత్యలతతో పాల్గొణి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, అబ్బురి శ్రీను, సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మనారాయణ,గణేష్ (టైలర్),యాలటూరి రవి, సిద్దిక్ (బబ్లు), కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 4)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ బాబు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడు బాలుర హాస్టల్ వసతి గృహాల్లో ఆదివారం సాయంత్రం ఉలవపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ అబ్దుల్ కరీం డాక్టర్, బాపనపల్లి పవన్ కుమార్, చీరితోటి గిరి బాబు, షహుల్ పఠాన్, షాజహాన్, ఎందేటి శ్రీహరి దామతోటి మధుబాబు, చెంచయ్య విద్యార్థులచే కేక్ కట్ చేయించి, విద్యార్థులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## జెలెన్స్కీని పుతిన్ బంధిస్తే..? ట్రంప్ను ప్రశ్నించిన అమెరికా కాంగ్రెస్ సభ్యుడు

ఘర్షణలకు వ్యతిరేకంగా తాము ఓటు వేస్తున్నామన్నారు. కానీ, తమ అధ్యక్షులు మాత్రం.. సైనికీకరణకు అనుకూలంగా ఉండే విదేశాంగలోని కొందరు వ్యక్తుల మాటలకు తలొగ్గుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తైవాన్ అధ్యక్షుడు లై చింగ్ తెను చైనా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని రష్యా నిర్బంధిస్తే ఏం చేస్తారని ప్రశ్నించారు. పెరిగిపోతున్న రక్షణ బడ్జెట్లకు, యుద్ధోన్మాద వ్యక్తులకు వ్యతిరేకంగా అమెరికా ప్రజలు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అమెరికా వ్యవస్థాపకుల సలహాలను పాటిస్తూ.. దేశ ప్రజలకు ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, పిల్లల సంరక్షణ, విద్యలో పెట్టుపడి పెట్టే పాలకులే మనకు అవసరమని వ్యాఖ్యానించారు. ఇక మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్తో సహా అనేక మంది అమెరికన్ చట్టసభ సభ్యులు ట్రంప్ చర్యలను వ్యతిరేకించారు.

**తర్వాతి టార్గెట్ పుతినేనా..?**

వెనెజువెలాపై మెరుపుదాడి చేసి ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ(వశ్రీవఅంఎఎ) సమర్థించారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ అరెస్టు గురించి ఆయన ప్రస్తావించారు. యూరోపియన్ జాతీయ భద్రతా సలహాదారులతో సమావేశం అనంతరం జెలెన్స్కీ విలేకరులతో మాట్లాడారు. 'నియంతలను ఈ విధంగా ఎదుర్కోవడం సాధ్యమైతే.. తర్వాత ఏం చేయాలో అమెరికాకు తెలుసు' అని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్పై దాడుల పరంపరను కొనసాగిస్తున్న పుతిన్ (గాబ్అఅ)ను కూడా ట్రంప్ ఇలానే హ్యాండిల్ చేయాలని సూచించారు.

## తర్వాత వంతు మీదే: ప్రత్యర్థి దేశాలకు ట్రంప్ వార్నింగ్

వెనుకాడనని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ..ఇతర దేశాల నుంచి అమెరికాకు సరఫరా అవుతున్న డ్రగ్స్ను కట్టడి చేయడమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విషయంలో వెనెజువెలా తర్వాత క్యూబా, కొలంబియా వంటి దేశాలపైనా దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు. అమెరికా వెనెజువెలా అధ్యక్షుడిని బంధించడాన్ని క్యూబా, కొలంబియా, మెక్సికో ఖండించాయి. ఆ దేశంపై యూఎస్ నిర్వహించిన దాడులు దురాక్రమణ కిందకే వస్తాయన్నాయి. ట్రంప్ చర్యలతో తాము కూడా అప్రమత్తమయ్యామని.. వెనెజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. ఈ విషయంపై ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్), ఐక్యరాజ్య సమితిని వెంటనే సమావేశం కావాలని కోరారు.

## ఒలింపిక్స్-2036 నిర్వహణకు భారత్ సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు.

భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్షిప్లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం... ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం

అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన అంబులెన్సులను మీడియాకు చూపించారు. కొత్త ప్రభుత్వం కడపకు 6 కొత్త అంబులెన్సులను కేటాయించిందని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా జిల్లా ఆసుపత్రిలో కొత్తగా వచ్చిన 6 అత్యాధునిక అంబులెన్సులను చూపిస్తూ, వైసీపీకి విమర్శించేందుకు ఏ అంశం లేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. మొత్తం మీద, వైసీపీ ఆరోపణలను కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతున్నారు.

## తెలుగువారి సేవలో నాలుగు తరాలు

తెలుగుభాషను ప్రపంచానికి చాటి చెప్పేలా ఇటువంటి కార్యక్రమం జరగడం, అందులో తనకు పురస్కారం లభించడం సంతోషంగా ఉందని సుందరశాస్త్రి తెలిపారు.

అయ్యన్నపాత్రుడి నుంచి పూర్ణకుంభ పురస్కారం అందుకుంటున్న దర్శకుడు కె.విశ్వనాథ్ తనయుడు నాగేంద్ర, తూర్పుబాగోతం కళాకారుడు శంకర్రావు, సినీనటుడు ఏడిద శ్రీరాం, బుర్రా సాయిమాధవ్, గద్దర్ కుమార్తె వెన్నెల, తోలుబొమ్మల కళాకారుడు చిదంబరం, పొత్తూరు రంగారావు.

## వినూత్న సంస్కరణలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా

రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ యువతకు సివిల్స్ ఉచిత కోచింగ్ అందిస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ప్రకటించాం. దివ్యాంగులకు ఉచితంగా 1750 త్రీ వీలర్స్ పంపిణీ చేయనున్నాం. ట్రాన్స్జెండర్లకు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

## మా పునాది వల్లే ఈ మైలురాయి భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం అని వివరించారు.ఎయిర్పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## భాష, వారసత్వం, సంస్కృతి వల్లే మన సంబంధాలు బలోపేతం: మారిషస్ అధ్యక్షుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 04)

ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదని మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తెలిపారు. మహాసభలు భాష, నాగరికతను మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

"తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, మారిషస్లో కూడా అంతే ప్రాముఖ్యం ఉంది. అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారు. ఈ పండగనాడు మారిషస్లో సెలవు దినం. పలు నాగరికతల మధ్య విభిన్న క్యాలెండర్లు ఉండవచ్చు గానీ, ప్రాథమిక సూత్రం మారదు. కొత్త ఆరంభాలను నిరంతరం దూరదృష్టితో మలచడం మన సమష్టి బాధ్యత. ఈ మహాసభ నిర్వహణ ఆంధ్ర సారస్వత పరిషత్తు దూరదృష్టికి నిదర్శనం. మీరు తెలుగు భాష, సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిపారు. తెలుగు.. భారత్లో మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉంది. తెలుగు భాష, సంస్కృతి ప్రవాసుల అంతర్భాగంలో ఉంది. ఇది రెండు దేశాలను కలిపే శాశ్వతమైన ప్రజా సాంస్కృతిక బంధాలను తెలుపుతుంది.

ఈ మహాసభ తెలుగు ప్రవాసుల గుర్తింపును తెలియజేస్తోంది. ఇది ఖండాల మధ్య అనుసంధాన్ని పెంపొందిస్తోంది. ఈ మహాసభల్లో జరిగిన చర్చల ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. అర్థవంతమైన తోడ్పటు అందిస్తాయన్నారు. భారత్, మారిషస్ల మధ్య సంబంధం ఉమ్మడి చరిత్ర, విలువలతో కలిగి ఉంది. తమ పూర్వీకులు భారత పుణ్యభూమి నుంచి వచ్చి భాషలను పరిరక్షంచారు. సంప్రదాయాలను కాపాడి తరతరాల పాటు వాటిని కొనసాగించారు. 2025 మార్చిలో భారత ప్రధాని మోదీ మారిషస్ను సందర్శించడం, ఆ తర్వాత మా దేశ ప్రధాని భారత్ను సందర్శించడంతో మా భాగస్వామ్యం ఎంతో పురోగతి సాధించింది. అధికారక రాజనీతికి మించి ఇరుదేశాల మధ్య సంబంధాలను నిలబెట్టేది ప్రజల అనుబంధమే. భాష, వారసత్వం, సంస్కృతి ఇరుదేశాల సంబంధాలను కలుపుతున్నాయి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధరమ్ బీర్ గోకుల్కు ఆంధ్ర సారస్వత పరిషత్ భారతమిత్ర అవార్డు ప్రకటించింది. మారిషస్ అధ్యక్షుడికి ఉత్తరాఖండ్ ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి, గజల్ శ్రీనివాస్ అవార్డు అందించారు.

## ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణ స్వీకారంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 4)

ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం రాత్రి ఒంగోలులో జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లా పట్టుకొమ్మ లాంటిదని, ఉగ్రనరసింహారెడ్డి సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమై, 2029 ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తుందని నాగేశ్వరరావు అన్నారు. ఉగ్ర నరసింహారెడ్డితో పాటు పార్లమెంటరీ కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.










షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఐసిడిఎస్‌లో అంతా ఆయనే...!

**అద్దె చెల్లింపుల్లో చేతివాటం**
**ప్రమోషన్ ఆర్డర్లకు పైసలివ్వాలంటున్న ఆయన**
**నోటిఫికేషన్ వస్తే రోస్టర్ పేరిట కాసుల పంట**
**సిడిపిఓ, సూపర్‌వైజర్లకు ఆయన చెప్పిందే వేదం**
**ఇదీ కనిగిరి ఐసిడిఎస్‌లో పరిస్థితి**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)

ఐసిడిఎస్‌లో అంతా ఆయనే...! ఏడేళ్ళుగా ఇక్కడే పని చేస్తూ అక్రమాలకు తెరలేపుతున్నాడు. ప్రాజెక్టులో అంతా తానై వ్యవహరించాల్సిన సిడిపిఓలను సైతం అతని కనుసన్నల్లో పని చేసేలా చేస్తూ కనిగిరి ఐసిడిఎస్‌లో తానే సుప్రీం అనే విధంగా వ్యవహరిస్తున్నాడు. ఎన్జీఓల సంఘ యూనియన్‌లో ఉన్న ఆయన తన మాట వినకపోతే మీకు ఇబ్బందులు తప్పవంటూ ఐసిడిఎస్ అధికారుల నుండి హెల్పర్ల వరకు బెదిరిస్తూ ప్రతి పనికి పైసలివ్వాల్సిందే నంటూ హుకుం జారీ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కనిగిరి ఐసిడిఎస్‌లో పని చేసే సిడిపిఓలు అంతా ఒంగోలులో నివాసం ఉండే వారే వస్తుండడంతో ఆయన ఆడిందే ఆట....పాడిందే పాట గా తయారైంది.

**అద్దె చెల్లింపుల్లో చేతివాటం....**

కనిగిరి పట్టణంలో అంగన్ వాడీ కేంద్రాలు ఎక్కువగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అద్దె చెల్లింపుల్లో ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి ఒక్కో కేంద్రానికి రూ.6 వేలు వరకు అద్దె చెల్లిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, కనీస వసతులు లేని రేకులషెడ్డులో నిర్వహిస్తున్న కార్యకర్త అకౌంట్‌కు రూ.6 వేలు అద్దె నగదు వేస్తూ ఫిఫ్టీ...ఫిఫ్టీ పద్ధతిలో ఐసిడిఎస్ అధికారులు వసూలు చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. పొదిలి రోడ్డులోని మండల పరిషత్ పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నా ఆ సెంటర్‌ల కార్యకర్తల అకౌంట్‌లకు అద్దెలు చెల్లింపులు చేయడం వారి అవినీతికి నిదర్శనంగా చెప్పవచ్చు. అద్దె భవనాల అద్దెను నిర్ణయించాల్సిన ఆర్అండ్‌బి అధికారులతో సంబంధం లేకుండా రూ.6 వేలు కార్యకర్తల అకౌంట్‌లకు వేయడం గమనార్హం. అన్ని శాఖల్లో ఇంటి అద్దెలను ఇంటి ఓనర్ అకౌంట్‌కు పంపుతారు. కానీ కనిగిరి ఐసిడిఎస్‌లో మాత్రం కార్యకర్త అకౌంట్‌కు వేసి కాసులు దండుకుంటున్నారనే విమర్శలున్నాయి.

**ప్రమోషన్‌ల పేరుతో లక్షల్లో వసూళ్ళు?**

ప్రమోషన్‌ల పేరుతో అంగన్‌వాడీ హెల్పర్లు (ఆయాలు)కు ప్రమోషన్‌లు కల్పిస్తామని మభ్య పెడుతూ లక్షల్లో వసూలు చేస్తున్నారనే విమర్శలు సీనియర్ అసిస్టెంట్ పై ఉన్నాయి. హెల్పర్లను పదవీ విరమణ చేసే కార్యకర్త కేంద్రానికి బదిలీ చేసి ప్రమోషన్ ఇప్పిస్తామని నమ్మబలికి " క్యాష్ " చేసుకుంటున్నారు. ఆశతో అంగన్‌వాడీ ఆయాలు ఐసిడిఎస్ అధికారులకు డబ్బులిచ్చి వారి చుట్టూ తిరుగుతున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల నోటిఫికేషన్ వచ్చిందంటే సీనియర్ అసిస్టెంట్‌కు పండగే పండగ....నోటిఫికేషన్ రోస్టర్‌లో కూడా చేతివాటం ప్రదర్శించారనే విమర్శలున్నాయి. దరఖాస్తు సమయంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అతనికి గిట్టని వారుంటే దరఖాస్తులోని ఏదో ఒక సర్టిఫికేట్ చించివేసి దరఖాస్తు తిరస్కరించిన సందర్భాలున్నాయి. 2019లో కనిగిరి ప్రాజెక్టులో సీనియర్ అసిస్టెంట్‌గా చేరిన ఆయన చేతివాటం ప్రదర్శించడంలో సిద్ధహస్తుడని కార్యకర్తలు, హెల్పర్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ హెల్పర్‌కు ప్రమోషన్ ఇప్పించేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలోనే ఓ అంగన్‌వాడీ హెల్పర్‌కు కార్యకర్త పై ఫిర్యాదు తయారు చేయించి పీడీ దగ్గరకు పంపారంటే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**ప్రమోషన్ ఆర్డర్లలో వసూళ్ళు?**

కూటమి ప్రభుత్వం ఇటీవల మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చారు. మినీలో పని చేసే వారికి కార్యకర్తలుగా పదోన్నతి ఇచ్చారు. కానీ సీనియర్ సహాయకుడు, అధికారిణి కలిసి రాజకీయ పైరవీలతో సంబంధం లేకుండా మీకు ప్రమోషన్లు ఇప్పించామని ఒక్కో కార్యకర్త రూ.30 వేలు ఇవ్వాల్సిందేనని సెక్టార్ లీడర్ల ద్వారా పదోన్నతి పొందిన వారి పై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలున్నాయి. గత వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ విద్యావంతుడు కాకపోవడంతో వీరు ఆడిందే ఆట....పాడిందే పాట గా జరిగింది. అవినీతికి అలవాటు పడ్డ ఈ అధికారులు అదే బాటలో పయనిస్తున్నారు. కానీ ఎమ్మెల్యే ఉగ్రకు మా అవినీతి గురించి తెలుస్తుందనే భయంతో లీడర్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా వసూళ్ళు చేసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు ఓ ప్రమోషన్ పొందిన కార్యకర్త వెలుగు ప్రతినిధికి సమాచారం ఇవ్వడం గమనార్హం.

**సూపర్‌వైజర్ల మార్పులు జరిగేనా?**

కనిగిరి ఐసిడిఎస్‌లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సూపర్‌వైజర్ల సెక్టార్లను మార్పు చేయాలని పీడీ కనిగిరి సిడిపిఓను ఆదేశించింది. సెక్టారు మార్చేందుకు కూడా మాకేంటి అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కనిగిరి ప్రాజెక్టులో 9 సెక్టార్లు ఉండగా 6 గురు సూపర్‌వైజర్లు మాత్రమే ఉన్నారు. వీరిలో ముగ్గురిని మాత్రమే మార్చి మిగతా ముగ్గురిని యదావిధిగా ఉంచాలని సిడిపిఓ, సీనియర్ అసిస్టెంట్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. అందుకు మిగతా ముగ్గురు సూపర్ వైజర్లు ససేమిరా అనడంతో మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కనిగిరి ఐసిడిఎస్ అక్రమాల పై జిల్లా స్థాయి ప్రత్యేక అధికారితో విచారణ జరిపి అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా జరిగేలా చూడడంతో పాటు అవినీతికి అడ్డుకట్ట వేయాలని కనిగిరి ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమాల పై సిడిపిఓ సరోజినిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె ఫోన్ పని చేయకపోవడం గమనార్హం.

---

# తాటిపర్తి నీకు దిక్కున్న చోట చెప్పుకో అధికారం మాది నిన్న అధికారులు పిలవరు

**తాటికాయంత అక్షరాలతో తాటిపర్తి పేరు పెట్టుకుని ఆసుపత్రి ప్రారంభించినప్పుడు ఎక్కడికి పోయింది నీ ప్రోటోకాల్**
**నువ్వు చేస్తే సంసారం, మేము చేస్తే వ్యభిచారమా**
**అసెంబ్లీ పోలేని దద్దమ్మ నువ్వు**
**జెడ్పీలో పైరవీలు మాట్లాడుతావా, ఫీట్లు చేస్తావా...?**
**ఎమ్మెల్యే తాటిపర్తి పై నిప్పులు చెరిగిన టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**
**దేశంలోనే విద్యుత్ చార్జీలు తగ్గించిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది**




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 4)

దేశంలోనే విద్యుత్ చార్జీలు తగ్గించిన చరిత్ర తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడుదని ఆదివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు గడిచిన ఐదు సంవత్సరాలలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజల భుజాలపై రూ.32 కోట్ల భారాన్ని మోపి రైతులను మోసం చేసింది మీరు కాదా అని విమర్శించారు. విద్యుత్‌ని రాష్ట్రంలో ఆదాయ వనరులుగా మార్చుకొని జేబులు నింపుకున్నది గత ప్రభుత్వం వైసీపీ నాయకులు కాదా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా చంద్రబాబు నాయుడు ఆనాడు చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించి దేశ చరిత్రలోనే విద్యుత్ ఛార్జ్ తగ్గించిన నాయకుడిగా గుర్తుండిపోయాడన్నారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందు యర్రగొండపాలెంకి ఇన్‌ఛార్జిగా నియమించబడ్డ నీవు అప్పటి మంత్రి సురేష్‌ని కాదని (తరువాయి 4లో...)

---

# కాపులకు రాజ్యాధికారం పవన్ కళ్యాణ్ వలన మాత్రమే సాధ్యం

**జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 4)

కాపులకు రాజ్యాధికారం పవన్ కళ్యాణ్ వలన మాత్రమే సాధ్యమవుతుందని జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పొదిలి పట్టణంలోని సాయి బాలాజీ కళ్యాణ మండపంలో కాపు జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా 11వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కాపు కుటుంబీకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలో 570 పైగా మార్కులు సాధించిన 200 మంది కాపు మెరిట్ విద్యార్థులకు సుమారు రూ.10 లక్షల వరకు నగదు ప్రోత్సాహం ప్రకాశం జిల్లా కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అందజేశారు. సుమారు 1200 మంది కాపు సోదర, సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో పలువురు కాపు రాజకీయ నాయకులు, ఉన్నత విద్యాధికారులు, ప్రభుత్వ టీచర్లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఇలాంటి ప్రతిభావంతమైన 11వ వార్షికోత్సవ వేడుకలు పొదిలిలో శ్రావణి వెంకటేశ్వర్లు దిగ్విజయం చేసినందుకు ప్రకాశం జిల్లా కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కమిటీ కాపు జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు సతీమణి విజయ గౌరిలను పూర్ణకుంభంతో స్వాగతించి, సన్మానించారు. అలాగే గత రెండు రోజులుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకుపోవడంలో ప్రతి పనిని దగ్గరుండి చూసుకున్న వారి సోదరులు వెలిశెట్టి నారాయణను కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారు అభినందిస్తూ గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, విద్యాధికారులు మాట్లాడుతూ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు ఎంతోమంది పేద కాపు మెరిట్ విద్యార్థులను గుర్తించి వారికి నగదు ప్రోత్సాహాన్ని అందించడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చిన కాపు కుటుంబీకులందరూ ఒకే చోట కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. (తరువాయి 4లో...)

---

# దివ్యాంగుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 4)



దివ్యాంగుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమశాఖ డైరెక్టర్ బి రవిప్రకాష్‌రెడ్డి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమ సంస్థ చైర్మన్ గుడిపూటి నారాయణస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సి హెచ్ సువార్త, ఇతర ప్రముఖులతో కలిసి ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంద్రధనస్సు లాంటి 7 వరాలను ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కోసం ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థలు, ఇతర కార్పొరేషన్లలో దివ్యాంగులకు నామినేషన్ ప్రాతిపదికన ప్రాతినిధ్యం, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర మైనార్టీలకు మాదిరిగానే దివ్యాంగులకు కూడా అందించడం, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు కూడా అందుబాటులోకి తేవడం, టిట్కో వంటి బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ పథకాలలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో ప్లాట్ల కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, (తరువాయి 4లో...)

# దివ్యాంగుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఏపీ రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు అక్కడే భద్రత పెన్షన్ల పంపిణీ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా, సంక్షమ కార్యక్రమ ఫలాలను లబ్ధిదారులకు వేగంగా అందించేలా త్వరలోనే దివ్యాంగుల సంక్షమ శాఖ సహాయ సంచాలకుల పోస్టుల్లో ఒక జిల్లాలో చూపులోపం ఉన్న అధికారికి పోస్టింగ్ కూడా ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు ప్రత్యేక ఉపకరణాలను అందిస్తున్నామన్నారు.















క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చూపులోపం ఉన్నప్పటికీ ఇటీవల విశేష ప్రతిభ చూపిన క్రికెటర్లు కరుణ కుమారి, దీపికలను ఏకంగా ముఖ్యమంత్రి అభినందించి, ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. దివ్యాంగులను అవహేళన చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లాలో దివ్యాంగుల కోసం హాస్టళ్ళు నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరినట్లు ఆయన చెప్పారు. విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ఉపయోగపడే యుడిఐడి కార్డులను దివ్యాంగులందరూ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. డైరెక్టర్ రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అంధులకు అక్షరజ్ఞానం ప్రసాదించి, ఆత్మవిశ్వాసం నింపిన మహనీయులు బ్రెయిలీ అని కొనియాడారు. ఆయా వర్గాల సంక్షమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మంత్రి సూచన మేరకు ప్రకాశం జిల్లాను వేదికగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా చర్యలు తీసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సింగిల్ రేషన్ కార్డు జారీ చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చొనిచ్చేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు లేఖ రాస్తామని చెప్పారు. ఉద్యోగ ఖాళీల భర్తీలో రోస్టర్ పాయింట్ల అమలులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తానని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి రవీంద్రబాబు, నేషనల్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామసుబ్బయ్య, విజువల్లి ఛాలెంజ్డ అన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రతన్ రాజు, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, దివ్యాంగ ఉద్యోగుల ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, గుడ్ న్యూస్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులు, సూర్య చారిటబుల్ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. లూయిస్ బ్రెయిలీ క్యాలెండర్‌ను, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరును కూడా ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# కాపులకు రాజ్యాధికరం పవన్ కళ్యాణ్ వలన మాత్రమే సాధ్యం







ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో సహకరించిన శ్రావణి యూత్ ఫోర్స్ వారందరికీ జిల్లా నాయకులు అభినందనలు తెలియజేస్తూ శ్రావణి వెంకటేశ్వర్లు చేసిన, సాధించిన పలు విషయాలను సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలా అనిల్ కుమార్ (శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్), బాలీశ్వరయ్య, దంటు రాఘవయ్య (శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్) మలగా రమేష్, దారం నాగవేణి సుబ్బారావు, కుప్పా రంగనాయకులు, శాసనాల వీరబ్రహ్మం, ఏలం వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు సతీమణి విజయలక్ష్మి, ఆకుపాటి వెంకటేష్, అవిశినేని వెంగన్న, చిట్టెం ప్రసాద్, ముత్యాల సుజాత, దమ్మలపాటి పాపారావు, కాకర్ల కాశయ్య, జవ్వాజి భాషాపతినాయుడు, యుద్ధం శ్రీను పాల్గొన్నారు. అనంతరం శ్రావణి వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లాలో కాపు టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యక్రమాలను ప్రతి సంవత్సరం దిగ్విజయంగా ముందుకు తీసుకెళుతున్న ఏపి కాట్వా వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు, ఏపి కాట్వా అధ్యక్షులు పేరూరు ఫణింద్ర కుమార్, హరిదాసుల ఎల్‌వి మాధవరావు, అధ్యక్షులు, చెన్నకేశవుల రమేష్ బాబు, వ్యవస్థాపకు ఉపాధ్యక్షులు, గోపిశెట్టి బంగారు రాజు ప్రధాన కార్యదర్శి, పోతంశెట్టి రమేష్, ఆర్థిక కార్యదర్శి, చోడిశెట్టి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు, తూము శ్రీనివాసరావు, వెన్నెల మల్లికార్జున్, ఉలాపు మురహరి మోహనకృష్ణ, పొదిలి కాట్వా వారికి అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# తాటిపర్తి నీకు దిక్కున్న చోట చెప్పుకో అధికారం మాది నిన్ను అధికారులు పిలవరు



ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలు, వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమాలలో ఏ అర్హత ఉందని పాల్గొన్నావు అని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను ప్రశ్నించారు. ఏమి అర్హత ఉందని నీ కారు ముందు పోలీస్ వెహికల్ సైరన్ వేసుకొని నియోజకవర్గ మొత్తం తిరిగావో సమాధానం చెప్పాలని ఎరిక్షన్ బాబు డిమాండ్ చేశారు. ఏ అర్హత ఉందని శిలాఫలకం పై మంత్రి పేరు కింద నీ పేరు వేయించుకున్నావని ప్రశ్నించారు. ప్రోటోకాల్ అప్పుడు గుర్తు రాలేదా అని అడిగారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సక్సెస్ అయి రాష్ట్ర ప్రజల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందుతుంటే చూసి ఓర్వలేక అబద్ధపు మాటలు, మోసపు మాటలు మాట్లాడుతున్నాడని చంద్రశేఖర్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇంట్లో కూర్చుని కళ్ళు మూసుకుంటే ఏం తెలుస్తది, బయటికి వచ్చి ప్రజల్లోకి వెళితే కదా ఏమి చేసింది... సూపర్ సిక్స్ ప్రజలకు అందాయా లేదా అనేది తెలిసేదన్నారు. ప్రతి తల్లిని అడుగు తల్లికి వందనం పడ్డాయో లేదో తెలుస్తుందన్నారు. ప్రతి అవ్వని అడుగు పింఛన్ అందుతున్నాయో లేదో చెప్తుందన్నారు. ప్రతి మహిళను అడుగు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందుతున్నాయో లేదో చెబుతారన్నారు. ప్రతి అక్క చెల్లెమ్మని అడుగు ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉందో అని, ప్రతి పేదవాడిని అడుగు అన్నా క్యాంటీన్లో అన్నం ఐదు రూపాయలకే పెడుతున్నారా లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఇంట్లో కూర్చుని గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముకుంటే ఏం తెలుస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం మాది... అధికారం మాది... నువ్వే అన్నావు కదా ఈ సారి జిల్లా పరిషత్ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కూర్చోబెడతా ఏం చేసుకుంటావో చేసుకో... కోర్టుకెళ్తా అన్నావ్ కదా వెళ్ళు నీ చేతనైంది చేసుకో అన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యల పై పోరాడి అధికారపక్షానికి సలహాలు ఇవ్వాలే కానీ చేతగాని దద్దమ్మ లాగా ఇంట్లో కూర్చొని నోటికి వచ్చిన కూతలు కూస్తూ పనికిమాలిన రాతలు రాయిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి











(షణ్ముఖ వెలుగు కంభం జనవరి 4)

మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మార్కాపురం డివిజన్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. మైదానంలో క్రీడాకారులను కలిసి వారితో ముచ్చటించి శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ వంటి మహనీయుని వర్ధంతి సందర్భంగా యువతను ప్రోత్సహించేలా క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఇంతటి చక్కని కార్యక్రమాన్ని చేపట్టిన మార్కాపురం డివిజన్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పోలీసు సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా పదాధికారుల సమావేశం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 4)

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా పదాధికారుల సమావేశం ఈ నెల 4న ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా ఎన్ వీర చక్రంని నియమించడం జరిగింది. అలాగే మరికొంత మందినీ పదాధికారులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు తాడికొండ సురేష్ యాదవ్, ప్రస్తుత జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దండు శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర పెద్దలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)
ఒంగోలు నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్ నందు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆదివారం ఉదయం ఆవిష్కరణ కార్యక్రమం చాలా ఘనంగా ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. సుమారు ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి రెండు వేల మంది కి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు కామేపల్లి సీతారామయ్య విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు . టిఎన్యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ రూపొందించిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వెబ్ సైట్ ను ఆంధ్ర ప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీచంద్ ఆవిష్కరించారు. విద్యార్థులు చదువుల నిమిత్తం స్కాలర్షిప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ కమ్మవారి సేవా సంఘం స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని భవిష్యత్తులో కూడా విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు అనే ఉద్దేశంతో పని చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో విద్య వైద్యం స్వయం ఉపాధి క్రీడలు వంటి అంశాలలో సహాయం చేయడం జరుగుతుందని అలానే కమ్మ సోదరులందరూ ఐకమత్యంగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విజయవాడ కమ్మ సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ, ప్రముఖ రచయిత మన్నె శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు, కాట్రగడ్డ రఘుపతిరావు, రావుల పద్మజ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, మోపర్తి లక్ష్మనారాయణ, బొడ్డపాటి వెంకట్, కోటపాటి కాశీరావు, వద్దంపూడి సుజాతరావు, గోగినేని రామారావు, గట్టినేని అయ్యన్న, పోతినేని శ్రీనివాసరావు, సంఘ కార్యవర్గ సభ్యులు, కమ్మసోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# ప్రతి మండలం, రెవిన్యూ డివిజన్‌లలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 4)
రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ప్రతి మండలం, రెవిన్యూ డివిజన్‌లలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని రైతులు తమ భూమి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతులు తమ సమస్యలపై సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ డివిజన్, కలెక్టర్ కార్యాలయాల వద్ద పరిష్కారం పొందవచ్చున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీరు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో పొందే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు రుసుము కేవలం రూ.40 నుంచి రూ.100లు చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. అలాగే రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల్లో పొందే సేవలపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇదే పద్ధతిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొందే సేవలపై కలెక్టరేట్ కు వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు నామ మాత్రము రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# వైభవంగా శ్రీ కోదండ రాముడి నగరోత్సవ సేవ

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 4)
మండలంలోని మున్నంవారిపాలెం నందు సంక్రాంతి సందర్భంగా జరిగిన శ్రీ కోదండరాముడి నగరోత్సవ సేవను శోభాయమానంగా వైభవంగా కనుల పండగగా నిర్వహించారు. 200 సంవత్సరాల చరిత్ర గల శ్రీ కోదండ రాముని దేవాలయం నందు గత 100 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కోదండరామడి ఉత్సవ విగ్రహ నగరోత్సవ వేడుకలు ఆదివారం మున్నం వారి ముఠా ఆద్వర్యంలో ప్రారంభమైనాయి. గ్రామంలో పది ముఠాలు కలిసి సంక్రాంతి వరకు ప్రతి రోజు వంతుల శ్రీవారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి కనుమ రోజున మున్నంవారిపాలెం శ్రీ కోదండ రామాలయం నుండి ఊరేగింపుగా శోభాయాత్రగా బయలుదేరి కొత్తపాలెం పంచాయతీలోని శ్రీ బాల కోటేశ్వర దేవాలయం నందు జరిగే తీరునాళ్ళా మహోత్సవంతో సంక్రాంతి ఉత్సవాన్ని ముగిస్తారు. గత 100 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమనికి శుక్రవారం మున్నంవారి ముఠా సేవతో ఆదివారం అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాపులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఒంగోలు పట్టణ యూనిట్ సంఘం అధ్యక్షులుగా కొరిపి కొండయ్య



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)
నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం భవనం భాగ్యనగర్ నందు ఒంగోలు పట్టణ యూనిట్ సంఘానికి ఆదివారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నామినేషన్లు స్వీకరించబడినది మొత్తం 12 పోస్టులకు 12 నామినేషన్లు రావడంతో ఈ 12 పోస్టులకు ఎవరు పోటీకి రాకపోవడంతో సాయంత్రం 4 తరువాత టైం ముగియడంతో నామినేషన్లు వేసిన 12 మందిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడమైనది ఎన్నిక కాబడిన వారు ఒంగోలు పట్టణ యూనిట్ సంఘమునకు ఎన్నికైనారు మూడు సంవత్సరములు పదవుల్లో కొనసాగుతారు అని ఎన్నికల అధికారి తెలిపారు. అధ్యక్షుడిగా కొరిపి కొండయ్య, ఉపాధ్యక్షులుగా ఆత్మకూరి సింగయ్య, దేవర వరలక్ష్మ, ముప్పవరపు ప్రసాదు, కార్యదర్శి కనుమూరి పెతును, సంయుక్త కార్యదర్శిలుగా నల్ల పోతుల తిరుపతమ్మ, దొడ్డ తిరుపతయ్య, పొదిలి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముతకనేని శ్రీను, ప్రచార కార్యదర్శిగా కసుకుర్తి సందీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వంగపాటి మాలకొండయ్య, ఏ నరసింహారావు, యు.లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెట్టు సంఘం గ్రామంలో క్లీన్, గ్రీన్ ప్రోగ్రాం








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 4)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా మర్రి చెట్టు సంఘం గ్రామంలో క్లీన్ , గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించి మర్రిచెట్టు, ప్రభుత్వ పాఠశాల పరిసరాలను శుభ్రం చేయటం జరిగింది. తరువాత గ్రామస్తులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపకులు సుబ్బాచారి, వల్లూరయ్య, సీనియర్ సహాయకులు రాజు పాల్గొనటం జరిగింది.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 4)

బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ అందులకు అక్షర అజ్ఞానాన్ని కనుగొని లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో ఎంతో మంది అంధులు వారు అభివృద్ధి చెందడమే కాకుండా దేశానికి ఒక మంచి వ్యక్తులుగా, గొప్ప శాస్త్ర వేత్తలుగా చరిత్ర సృష్టిస్తున్నారు అన్నారు. కళ్ళు లేని వారు ఎందులకు తీసిపోని విధంగా దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యఅతిథిగా వచ్చిన వల్లంకొండు సూర్య యూత్ స్టైల్ అధినేత అంధులకు నిత్యవసర వస్తువులు మూడు టిక్కిల బియ్యం, బట్టలు ఉచితంగా అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మా తరం నుండి వచ్చిన సాంప్రదాయంగా వస్తుందని చెప్పారు. దివ్యాంగులకు సేవ చేయటం దేవునికి సేవ చేసినట్టుగానేభావిస్తున్నట్టుగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మణికల సుధాకర్ హాజరై దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే అట్లూరు మండల గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యుల అంధులకు వారి యొక్క కుటుంబాలు స్థితిగతులను గమనించి అందుల తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్న తరుణంలో మానవత్వంతో రూ.2000 రూపాయలు ఉచితంగా విరాళంగా ఇచ్చారు. ఈ యొక్క సందర్భాల్లో మల్లికార్జున్‌రెడ్డి కేకును ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాజు రాజంపేట ఎన్ఆర్ఐ స్పందించి టీ, బిస్కెట్, వాటర్ బాటిల్లను స్పాన్సర్ చేశారు. టేబుల్ సప్లయర్ సేమియానాలు హుస్సేన్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రఫీ, టౌన్ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, జె వెంకటసుబ్బయ్య రాయల్, హరి రాయల్ వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ హుస్సేన్, గురయ్యా, శ్రీరాములు, ఖాదర్బాషా, ప్రసన్నకుమార్, గడ్డం దేవా ఓవయ్య, కేశవులు, సురేష్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత గుంటూరు ఐజాక్ బాబుకు ఘన సత్కారం








(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 4)

పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి పర్యవేక్షణలో గుంటూరు ఐజాక్ బాబు దంపతులను జన విజ్ఞాన వేదిక నాయకులు, విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ముందుగా సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము గత వారంలో సర్ సివి రామన్ మేడం క్యూరీ అవార్డు పొంది మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ, ప్రస్తుత రాష్ట్ర జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న మర్రిపూడి మండలం కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న గుంటూరు ఐజాక్ బాబు దంపతులను జెవివి కార్యకర్తలు విశ్రాంత ఉద్యోగులు పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు ఏ బాదుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ సమర్థవంతమైన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఐజాక్ బాబుకి రాష్ట్రస్థాయి అవార్డు రావడం చాలా అభినందనీయమని కొనియాడారు. తదుపరి జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ఐజాక్ బాబు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎన్నో సార్లు పాల్గొని అవార్డులు పొందడం అభినంద నియమని దాసరి గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గుంటూరు ఐజక్ బాబు మాట్లాడుతూ సర్ సివి రామన్ మేడం క్యూరీ రాష్ట్ర స్థాయి అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉందని సైన్స్ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతూ తనను, తన కుటుంబ సభ్యులను ఎంతో ప్రేమాభిమానులతో ఘనంగా సత్కరించినందుకు సంతోషంగా ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులకు, విశ్రాంత ఉద్యోగులకు ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, పుర ప్రముఖులకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కార్యదర్శి బి దేవ ప్రసాద్, పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కార్యదర్శి మదార్ వలి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే యలమందారెడ్డి, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ చిరంజీవి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, విశ్రాంత ఉద్యోగులు మూసా జానీ, సీతారామయ్య, ఉపాధ్యాయులు బీవీ రెడ్డి, ఆంజనేయ చౌదరి, నలబోలు కోటేశ్వరరావు, వెంకటరామయ్య, బి కృపారావు, తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పంటల నమోదు పకడ్బందీగా జరగాలి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
### ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం
### పేదల ఆరోగ్యానికి వరప్రదాయని సీఎంఆర్ఎఫ్



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 4)

పర్చూరు నియోజకవర్గంలో పంటల నమోదు (క్రాప్ బుకింగ్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మార్టూరు వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య ఈ క్రాప్ బుకింగ్ ను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు ఒక్కరూ మిగలకుండా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంటల నమోదు పూర్తిగా జరిగితేనే రైతులకు ప్రభుత్వ పథకాల లాభాలు అందుతాయన్నారు. అందుకే క్షత్రస్థాయిలో రైతులను కలిసి అవగాహన కల్పిస్తూ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అన్నదాతల ప్రయోజనమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సీఎం సహాయనిధి, ఎల్ఓసీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి వరప్రదానిగా మారిందని, అత్యవసర చికిత్సకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిఫారసు మేరకు ఇంకొల్లు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.1,47,143 చెక్కును అందజేశారు. అలాగే ఇసుకదర్శి గ్రామానికి చెందిన వల్లెపు పార్వతికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1 లక్ష చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా అందజేశారు. మైనారిటీ సంక్షమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలప్రదంగా అమలవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీల తగ్గింపుపై ఎమ్మెల్యే ఇంటూరి హర్షం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 4)

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిర్ణయం తీసుకోవడం పట్ల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 - 19 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ, ఏపీ ఆర్ సి ఇటీవల కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. అయితే ఆచార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించారని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3.5 రూపాయలు వసూలు చేస్తే, తమ ప్రభుత్వం దాన్ని 1.5 రూపాయలకు తగ్గించిందని చెప్పారు. అలాగే జగన్ పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం 4.70 రూపాయలకి కొనుగోలు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు రాయితీలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)**



ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేసి వేణుగోపాల్ రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ చెందిన 25 జిల్లాలకు అధ్యక్షలతో పాటు16 నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సమస్త గత నిర్మాణంలో భాగంగా ఏఐసిసి నాయకులను జిల్లాలకు పరిశీలకు లుగా నియమించి వారం రోజులు పాటు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజ కవర్గలలో నియోజకవర్గ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ నాయకుల యొక్క, పార్టీ శ్రేణుల యొక్క వ్యక్తిగతంగా ఒక్కొక్కరి అభిప్రాయాన్ని సేకరించి, ప్రస్తుతం పనిచేస్తున్న డీసీసీ అధ్యక్షల పనితీరు, ఆశావాహుల పనితీరు, వివిధ సామాజిక వర్గాల సమతుల్యం అన్ని అంశాలను పరిశీలించి, పార్టీ నాయకులు అభిప్రాయాలను క్రోడీ కరించి డిసిసి అధ్యక్షలు నియామ కానికి ఏఐసీసీ జిల్లాలకు కేటాయించిన ఏఐసిసి పరిశీలకులు ఏఐసిసి అధ్యక్షలు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీకి ఇచ్చిన నివేదిక ఆధారంగా డిసిసి అధ్యక్షలు యొక్క నియామకం జరిగింది. ప్రకాశం జిల్లాకు ఏఐసిసి పరిశీలకునిగా ఉత్తరప్రదేశ్ చెందినట మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్, ఏపీసిసి నుంచి జిల్లా సమన్వయకర్తలగా నియమింపబడిన ఏపీసిసి రాష్ట్ర డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ కే. జాన్ బాబు, ఏపీసిసి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వి సతీష్లు ప్రకాశం జిల్లాలో గత సంవత్సరం నవంబర్ 26వ తారీకు నుండి డిసెంబర్ 2 వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు షేక్ సైదా సారధ్యంలో ఒంగోలు, కొండేపి, కనిగిరి, దర్శి, మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మండల పట్టణ పార్టీ అధ్యక్షలు అనుబంధ సంఘాల అధ్యక్షలు, పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు యొక్క అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది, ఈ సమావేశాల్లో నూటికి 95 శాతం మంది ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతు షేక్ సైదాను తిరిగి అధ్యక్షుడిగా కొనసాగించాలని కోరిన మీదట అలాగే సైదా డిసిసి అధ్యక్షుడిగా పదవీ బాధ్యత చేపట్టి 14 నెలల కాలంలో జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కార్యక్రమాలను, పార్టీ సంస్థగత నిర్మాణానికి చేసిన కృషి, నిత్యం ప్రజలతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక చర్యలను ఎండగడుతూ చేసిన ఉద్యమాలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా నిత్యం డిబేట్లో పాల్గొంటున్న పార్టీ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, ప్రజా సమస్యలపై గల మెత్తుతున్న షేక్ సైదా కార్యదీక్షను పరిగణలోకి తీసుకొని ఆయనను తిరిగి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.

### షేక్ సైదాకు పలువురు అభినందనలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా షేక్ సైదా రెండో పర్యాయం ఎన్నికైన సందర్భంగా జిల్లాలోని పలువురు పార్టీ నాయ కులు, రాష్ట్రంలోని పార్టీలోని ప్రధాన నాయకులు పలువురు అభినందన లుతెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, సొంత నూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్ , మేడబలిమివెంకటేశ్వరరావు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షలు మన్నం ప్రసన్నన్న రాజు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా మైనారిటీష్యల్ అధ్యక్షలు షేక్ మహబూబ్ అలీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు షేక్ రెహనాబాను, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ సుబ్బారావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షలు కొండ సుబ్బారావు, బొద్దు సతీష్ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షలు శేఖర్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, కాకర్లపూడి వేణు,ప్రధాన కార్యదర్శులు, విరినేని వెంకట నర్సయ్య, మధు, ప్రసాద్ వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షలు, జిల్లా ఉపాధ్యక్షలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు అభినందనలు తెలిపారు.

# యూటీఎఫ్ గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## మహిళా ఉపాధ్యాయినీలను సన్మానిస్తున్న సంఘ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 4)**

గిద్దలూరు పట్టణంలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని మార్కాపురం జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి దేవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్, ప్రధానోపాధ్యాయినీలు లక్ష్మదేవి, మంజూరేఖ, భారతి లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. మండల విద్యాశాఖ అధికారి అశ్విని కుమార్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయినీలు విద్యాభివృద్ధికి బాగా కృషి చేస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా కార్యదర్శి పిచ్చయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శనీయమని, ఆమె స్ఫూర్తితో మహిళలు ఉన్నతమైన ఆశయాలు సాధించాలన్నారు. సభాధ్యక్షరాలు మాధవి దేవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా పలు మహిళ ఉపాధ్యాయినీలు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. గిద్దలూరు మండల అధ్యక్షలు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలకు చెందిన దాదాపు 70 మంది మహిళా ఉపాధ్యాయునీలకు జిల్లా కార్యదర్శి మాధవ దేవి, గిద్దలూరు మండల ఉపాధ్యక్షరాలు రంగ సుధా, మండల కన్వీనర్ నాగమణి, జిల్లా కౌన్సిలర్ సుభాషినీ, జయప్రద చేతుల మీదుగా నోటుబుక్స్,కీ చైన్స్,పెన్నులు మరియు పూలమాల దుశ్శాలువతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన వరలక్ష్మమ్మను, చంద్రకళను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల సభ్యులు హాజరై జయప్రదం చేసినందుకు సభాధ్యక్షలు మాధవి దేవి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలం ఉపాధ్యక్షరాలు రంగ సుధా, మండల కన్వీనర్ నాగమణి, జిల్లా కౌన్సిలర్ సుహాసిని, అనురాధ, శ్రీదేవి, జయప్రద ,సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ హరికుమార్, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి , ట్రెజరర్ మురళీధర్ రెడ్డి, కొమరోలు మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయచంద్రా రెడ్డిలు పాల్గొన్నారు. రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రియాశీలకంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి అశ్వని కుమార్ హాజరై ప్రారంభ ప్రసంగం చేశారు. గిద్దలూరు మండల ప్రధానోపాధ్యాయినీలు లక్ష్మదేవి , మంజు రేఖా,భారతి ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో మహిళ సాధికారికతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జ్యూ.ూ – కన్వీనర్ ఆవుల రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, జయచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సుధనగుంట వెంకట సుబ్బయ్య జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జనవరి 4)**

మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద సుధనగుంట నరసింహారావు తండ్రి వెంకట సుబ్బయ్య 120వ జయంతి వేడుకలలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షలు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మద్దినేని హరిబాబు, మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, టెంపుల్ చైర్మన్ మార్నేని రాఘవ, వరాల చౌదరి, గట్టినేని అయన్న, వడ్డింపూడి శ్రీనివాసరావు, ముప్పవరపు ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డి, కొరాఠి నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పలపాటి నాగేంద్రమ్మ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 4)**

ఎస్‌జివిఎస్ కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాణ స్వీకారం ఉత్సవంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొఠారి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ప్రమాణ స్వీకారం చేసిన ఉగ్ర నరసింహారెడ్డి, కోఠారి నాగేశ్వరరావులకు మహిళ టిడిపి సీనియర్ నాయకురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసి సమన్వయం చేస్తూ ముందుకు సాగాలని కోరారు. ఆమెతోపాటు రమణమ్మ ఉన్నారు.

## రహదారి పై మన బాధ్యత పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 4)**

37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఈ నెల 4న ఆదివారం మార్కాపురం జిల్లా మార్కాపురం రైల్వే స్టేషన్ , కారు స్టాండ్ నందు మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు ఆటో, కార్ స్టాండ్ డ్రైవర్లకి ప్రమాదాలు వాటి నివారణ, రహదారి పై మన బాధ్యత గురించి ఆటో డ్రైవర్ల, కారు డ్రైవర్స కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకి ఓవర్ స్పీడు వెళ్లకుండా, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం మత్తు పదార్థాలు సేవించకుండా, డ్రైవింగ్ చేసేటప్పుడు పక్కవారితో మాట్లాడకుండా రోడ్డుపై నిరంతరం మన దృష్టిని ఉంచాలన్నారు. ప్రతి డ్రైవర్ రోడ్డు మీద నడిపితే తప్పుడు మన కుటుంబాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రమాదంలో ఏదైనా జరిగిన ఎడల మన కుటుంబం నష్టపోతుందన్నారు. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ప్రతి డ్రైవర్‌కు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు సూచించారు.



# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు**

**900 మందికి పైగా తరలివచ్చిన రోగులు**

**ఉచితంగా కంటి పరీక్షలు, మందుల పంపిణీ**

**పేదల సేవలో ముందుంటాం ఎమ్మెల్యే ఇంటూరి**

**భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తాం**

**సభా వేదికపై ఎమ్మెల్యే కుమారుడు సందీప్ పుట్టినరోజు వేడుకలు**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 4)**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరులో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం విజయవంతమయ్యింది. కందుకూరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గం కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పెదకాకాని శంకర నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో 950 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించగా, వారందరినీ పెదకాకాని శంకర నేత్రాలయకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు.

శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా ఈ నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, అధికారులు, టిడిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడే సభా వేదికపై సందీప్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును సందీప్ కట్ చేయగా, అక్కడికి వచ్చిన వారంతా సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

పేదల సేవకు ప్రాధాన్యత

వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత సందర్భంలో, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలో భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈసారి అన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా మల్టీ స్పెషాలిటీ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. అంచనాలకు మించి భారీగా ప్రజలు తరలివచ్చి, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే నాగేశ్వరావు సంతోషం వ్యక్తం చేశారు. చివరిగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్యులు, టిడిపి మహిళా కార్యకర్తలు, పార్టీ నేతలకు ఆయన అభినందనలు తెలిపారు.

900 మందికి పైగా పరీక్షలు

ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరంలో 950 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఎక్కువమందికి కంటి పరీక్షలు నిర్వహించి చుక్కల మందు అందించారు. మిగిలిన వారిలో 400 మందికి కంటి అద్దాలు అవసరమని తేల్చారు. వారందరికీ ఎమ్మెల్యే గారు సొంత ఖర్చుతో కంటి అద్దాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 250 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించగా, వారందరినీ రాబోయే రెండు మూడు రోజుల్లో పెదకాకానిలోని శంకర నేత్రాలకు తరలించి ఆపరేషన్లు చేయించబోతున్నారు, అనంతరం అక్కడే రెండు రోజులపాటు చికిత్స చేసి, తిరిగి రోగులను ఇంటిదగ్గర సురక్షతంగా దించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు, శంకర నేత్రాలయ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక వైద్యారోగ్య సిబ్బంది, టిడిపి మహిళా కార్యకర్తలు, వాలంటీర్లుగా సేవలందించిన పట్టణ ఆర్యవైశ్య సోదరులను ఘనంగా సత్కరించారు. తొలి విడతగా 15 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కు బస్సులు తీసుకువెళ్లారు. శిబిరానికి విచ్చేసిన రోగులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పోలీస్ అధికారి వి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష, కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ ఇంద్రాణి, జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహామూర్తి, పీహెచ్ యం ఉన్నం పద్మావతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, రూబీ, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మరాజ్యం, అశ్వినిరాణి, అఖిల, బెజవాడ ప్రసాద్, నల్లూరి సూర్యనారాయణ, చల్లా మహేంద్ర, నియోజకవర్గ టిడిపి నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..




















# వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను ఖండిస్తున్నాం

## డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 4)

వెనిజులా అధ్యక్షుడికి వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాలు సాగిస్తున్న అప్రజాస్వామిక చర్యలను, అక్రమ అరెస్టుల కుట్రలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది అని డివైఎఫ్వై జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ప్రకటనలో తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దేశంపై అమెరికా సాగిస్తున్న ఆధిపత్య ధోరణి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ వెనిజులా ప్రజల తీర్పును గౌరవించకుండా, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయాలని అమెరికా ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతమన్నారు. వెనిజులాలోని సహజ వనరులను, ముఖ్యంగా చమురు నిల్వలను హస్తగతం చేసుకోవడమే లక్ష్యంగా అమెరికా ఈ తరహా అక్రమ ఆంక్షలకు మరియు కుట్రలకు పాల్పడుతోందని తెలిపారు. వెనిజులా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ మదురో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూడటం అమానుషమన్నారు. వెనిజులా అంతర్గత విషయాల్లో అమెరికా జోక్యాన్ని వెంటనే నిలిపివేయాలి. తమ నాయకుడిని ఎన్నుకునే హక్కు కేవలం వెనిజులా ప్రజలకు మాత్రమే ఉంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వెనిజులా యువతకు, ప్రజలకు డివైఎఫ్వై తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తోంది అని తెలిపారు. వెనిజులా గడ్డపై అమెరికా పెత్తనం సాగనివ్వబోమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభ్యుదయ శక్తులు ఈ అన్యాయాన్ని ఎదిరించాలని పిలుపునిస్తున్నామన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com